# ఇచ్చట వెన్నెల అమ్మబడును

కొలపల్లి ఈశ్వర్

A అడల్ట్స్ ఓన్లీ కథ

నా చేతిలోని ఫొటోగ్రాఫ్ వంక తదేకంగా చూశాను.

స్వప్న!

ఎంతందంగా ఉంది!

గాఢ సుషుప్తి వేళ మనోమందిరంలో అలవోకగా కదలాడే జ్ఞాపకాల మబ్బులి తెరలకు వేళ్లాడే నక్షత్రంలా.. ధగ ధగ లాడుతూ..

నేనింతకు ముందెప్పుడూ ఆఘ్రాణించని ఒక విచిత్రమైన పరిమళం. ఆ ఫొటోలోంచి వ్యాపించి నన్ను చుట్టేసి... ఉక్కిరి బిక్కిరి చేస్తున్న భావన.

స్వప్న!

నిజంగా ఒక మధుర స్వప్నంలా వుంది. ఆ కళ్లు నేనెప్పుడూ వినని కథలేవో చెబుతున్నాయి.

ఆమె చెక్కుటద్దాల్లోంచి నెప్పుడూ చూడని ఒక రసరాజ్యం కన్పిస్తోంది.

ఆ అధరాలు-ఉమర్ ఖయ్యాంకి సాకీ అందిస్తున్న మధు పాత్రల్లా వున్నాయి.

"ప్" అప్రయత్నంగా నిట్టూర్చాను.

అటువంటి ఆమెను చూడకుండానే తను ప్రయాణం కావలసి వస్తుందని అనుకోలేదు.


సరిగ్గా మూడు రోజుల క్రితం-నేను ఇంటర్వ్యూ కోసం ఇలా బయలుదేరి వస్తున్నప్పుడు మా పక్కింట్లో కాపురం వుంటున్న పార్వతమ్మగారు హడావుడిగా వచ్చారు.

వాళ్లీమధ్యనే కొత్తగా ఆ ఇంట్లోకి వచ్చారు. పార్వతమ్మగారితోపాటూ పక్షవాతంతో తీసుకుంటున్న ఆమె భర్తా, కాలేజీకి వెళుతున్న ముగ్గురు కూతుళ్లూ, స్కూల్ ఫైనల్ చదువుతున్న ఒక కొడుకు వుంటారా యింట్లో.

వాళ్లలో ఎర్నింగ్ పర్సన్ ఎవరూ లేకపోయినా అన్నీ సజావుగా జరిగిపోతుంటాయి.

భర్తకు మందుల దగ్గర్నుంచి పిల్లల బట్టలూ చదువులూ లాంటి ఏ విషయానికీ ఆమె తడుముకోగా నేనెప్పుడూ చూళ్లేదు.

పోనీ ఆస్తిపాస్తులేమన్నా వున్నాయా అంటే అలాంటివేం లేవని తెలిసింది.



మొత్తం మీద తేలిన విషయం ఏమంటే...ఆవిడకు ఈ ముగ్గురి కూతుళ్లకన్నా పెద్దదైన ఓ కూతురుందనీ ఆమె హైదరాబాదులో ఏదో పెద్ద ఉద్యోగం చేస్తోందనీ.

"అది నా బిడ్డ కాదమ్మా...మా యింటి దేవత. పెళ్లీ పెటాకులూ మానేసి మాకోసం ఒంటరిగా అంత దూరం వెళ్లి ఉద్యోగం చేస్తోంది. అదే లేకుంటే మేమంతా ఏమైపోయేవాళ్లమో!" అంటూ పార్వతమ్మ ఓసారి మా అమ్మతో కంటతడి పెట్టుకుంటూ అనడం విన్నాన్నేను.

"ఆ పిల్ల..చేసేది ఎంత పెద్ద ఉద్యోగమో ఏమోరా. నెలకి దాదాపు పది వేల దాకా పంపిస్తుంది. ఎందుకూ ఈ కాలపు మగపిల్లలు..కోసుకు తింటానికక్కూడా పనికిరారు" అంటూ ఆమెను అమ్మ చాలా సార్లు మెచ్చుకునేది.

నేను బియ్యస్సీపాసై, ల్యాబ్ టెక్నీషియన్ కోర్స్ చేసిన నిరుద్యోగిని.

వాంటెడ్ కాలమ్స్ చూస్తూ దానికీ దీనికీ అప్లై చేస్తూ-ఇంటర్వ్యూలకు అటెండ్ అవుతూ వుంటాను.

అలా అప్లై చేసినప్పుడు-వచ్చింది ఇంటర్వ్యూ. అందుకోసం నేను హైదరాబాద్ వెళుతున్నానని తెలిసి వచ్చిందావిడ. వాళ్లమ్మాయి అడ్రస్ ఇచ్చి కాస్త క్షేమ సమాచారాలు కనుక్కొమ్మంది.

ఈమధ్య ఆ అడ్రస్‌కి పార్వతమ్మగారు ఉత్తరం రాసినా ఆమె రిప్లై ఇవ్వలేదట. మామూలుగా డబ్బుమాత్రం అందిందట. విషయం కనుక్కొ రమ్మంది.

ఎంత అడ్రస్ వున్నా కనీసం ఆమె ముఖం ఇలా వుంటుందనైనా తెలిస్తే బాగుండునన్నాను నేనామెతో.

వెంటనే వెళ్లిపోయి ఆ అమ్మాయి ఫొటోగ్రాఫ్ ఒకటి పట్టుకొచ్చి ఇచ్చింది.

ఆ ఫొటోలో ఆమెను చూడగానే చిక్కబడింది నా మనసు.

అందం అంటే ఏంటి? అనుకున్నాను.

'స్వప్న' అని బదులిచ్చింది నా మనసు.

అడక్కుండానే ఓ దేవత అడ్రస్‌నీ, ఫొటోనీ నా అరిచేతుల్లో పెట్టిన పార్వతమ్మగారికి కృతజ్ఞులు చెప్పుకున్నా మనసులోనే.

నిన్న ఇక్కడ హోటల్లో దిగి ఇవ్వాళ ఇంటర్వ్యూ తతంగం ముగించుకుని ఆమె అన్వేషణలో పడ్డాను.

పార్వతమ్మగారిచ్చిన అడ్రస్ ప్రకారం వెళితే అక్కడ స్వప్న రెసిడెన్స్ కనబడలేదు సరికదా అదసలు రెసిడెన్షియల్ ఏరియాయే కాదని అర్థమైంది.

సరే, అడ్రస్‌లో ఏదైనా తేడ వచ్చిందేమోనని ఆ చుట్టుపక్క ప్రాంతాలన్నీ గాలించాను. ఫలితం శూన్యం. హైదరాబాద్ నాకేం పెద్ద తెలిసిన ఊరు కాదు. అయినా ఆశ చావక కోఠీ సెంటర్లో, అబిడ్స్‌లో.. ఇంకా అలా కొన్ని చోట్ల.. ఒక్కో అరగంట చొప్పున నిలబడి వచ్చేపోయే అమ్మాయిల ముఖాల్ని ఫొటోతో సరిపోల్చుకున్నాను.

ప్చ్.. స్వప్న కనబడలేదు. నా స్వప్నం నెరవేరలేదు.

రాత్రి ఎనిమిది దాటుతున్నప్పుడు-హోటల్‌కొచ్చి కింద రెస్టారెంట్‌లో భోంచేసి ఇలా రూమ్‌లోకొచ్చి పడుకున్నాను.

స్వప్న కోసం ఆగానుగాని.. ఇంటర్వ్యూ అవగానే రైలెక్కేసి వుంటే.. ఈపాటికి మా వూరికి సగం దూరంలో వుండేవాణ్ని.

టైం వేస్ట్.. రూమ్ రెంట్ వేస్ట్.. భోజనం ఖర్చు వేస్ట్.. ఎవ్రీథింగ్ వేస్ట్.

కానీ వేస్ట్ గురించి నా మనసు బాధపడ్డం లేదు. స్వప్నను చూడలేకపోయానే అన్న వెలితి నా గుండెల్ని పిండేస్తోంది.

మళ్లీ ఫొటోగ్రాఫ్‌లోకి చూశాను.

ఈసారి నాకెందుకో స్వప్న అందంకాదు హృదయం కనబడింది.

''ఐ సర్వ్‌ద పూర్ అండ్ నీడీ'' అని ఓ మిస్సిండియా అన్నా..

''మదర్ థెరిసా నా ఆదర్శం-ఆమె అడుగుజాడలే నాకు మార్గదర్శకం'' అని ఓ మిస్ యూనివర్స్ అన్నా.. దటీజ్ జస్ట్ ఫర్ విక్టరీ సేక్.. ఫ్యాషన్ సేక్.

బట్ ఈ బ్యూటీ.. ఏ స్టేట్‌మెంటూ ఇవ్వకుండానే తన జీవితాన్ని మరొకరి కోసం త్యాగం చేస్తోంది. అయినవాళ్లకు దూరంగా.. ఇంతటి మహానగరంలో ఒంటరిగా.. జీవితంతో పోరాడుతోంది.

రియల్లీ ఐ అప్రిషియేట్ యు స్వప్నా.

నిన్ను కలవలేకపోతున్నాను. ఇన్ పర్సన్.. నీకు అభినందనలు చెప్పలేకపోతున్నాను.

కాలింగ్ బెల్ మోగింది. అప్రయత్నంగా టైమ్ చూశాను. రాత్రి పదకొండు కావస్తోంది.

ఈ వేళప్పుడు ఎవరూ?

బోయ్ అయివుంటాడు. లేచెళ్లి తలుపు తెరిచాను.

ఆమెవరో... సుడిగాలిలా లోపలికి దూసుకొచ్చింది. వచ్చినంత వేగంగా తలుపు బోల్ట్ పెట్టింది.

అవాక్కయి చూస్తున్న నాకేసి తిరిగి మెత్తగా నవ్వింది.

ఆమె.. ఆమె

# సౌందర్యాన్ని వృద్ధి చేసే టానిక్ ప్రేమ



మనం ఎవరినైనా అభిమానించినప్పుడు, ప్రేమించినప్పుడు ముఖంలో ఒక అందమైన నిండుదనం వస్తుంది. కళ్లు కాంతివంతంగా ప్రకాశిస్తాయి. ఎవరినీ అభిమానించలేని, ప్రేమించలేని వారి కళ్లు, ముఖం నిస్తేజంగా, కాంతిహీనంగా వుంటాయి.

ప్రేమ కేవలం ఒక బాహ్య లక్షణం కాదు. ఒక అనివార్య ప్రేరణ వల్ల తాత్కాలికంగా మనసులో కలిగే ఆనందం కాదు ప్రేమ. ప్రేమలో అందం వుంటుంది. ఆనందం వుంటుంది. దానివల్ల రసజ్ఞత పెరుగుతుంది. అంతేకాదు ప్రేమ బహుముఖంగా వ్యాపించే ఒక అపూర్వ శక్తి. ప్రేమ పొంగితే, ఆ వ్యక్తి అసాధ్యాలను కూడా సుసాధ్యం చేసుకోగలడు. తద్వారా జీవితాన్ని ఆనందమయం, సౌందర్యమయం చేసుకోగలడు. ప్రేమకు సంతృప్తి వుండదు. శ్రమ అనిపించదు. విసుగు అనిపించదు. నిరంతరం నవచైతన్యంగా వివిధ రూపాలలో ఆనందం అపారమవుతుంటుంది. ఒకరిని ప్రేమిస్తున్నారు అంటే మీ ముఖం సూర్యకాంతిలో తామర పూవులా వికసిస్తుంది. వింత వెలుగుతో ప్రకాశిస్తుంది. ప్రేమ, సౌందర్యం, మాధుర్యం, శోభ ఈ పదాలన్నీ ఇంచుమించు ఒకటే. ప్రేమలో పుట్టేవే! ఒకరిని ద్వేషించడం కష్టం కాదు. ప్రేమించడమే కష్టం. అందుకే అంటారు ప్రేమ చాలా శక్తివంతమైన ఆయుధమని. అది అలసటని మాయం చేస్తుంది. చేస్తున్న పని ఎంత కష్టమైనా సులభ సాధ్యమైపోతుంది. కష్టమనిపించదు. ''జీవితమంతా సమస్యలమయమైనా, జీవిత పోరాటం ఎంత అసాధ్యమనిపించినా చివరిదాకా ఇప్పుడే ఇక్కడే నీవు పోరాడి తీరాలి'' అని అరవిందుడు 'బేసిస్ ఆఫ్ యోగా'లో చెబుతాడు. మీలో సహృదయత, ప్రేమ ఉంటే, మీ సౌందర్యం ఆటోమాటిక్‌గా వృద్ధి పొందుతుంది. ఒక విధమైన తేజస్సు వస్తుంది. తెలియని ప్రత్యేకతను సంతరించుకుంటారు.

తాత్కాలికంగా కలిగే నష్టాలు, కష్టాలు, అపజయాలు స్థిరమైనవి కావు. వరదలు, కరువులు, కాటకాలు, భూకంపాలు మొదలైనవి ఎన్నో ప్రకృతి బీభత్సాలు సర్వనాశనం కలిగిస్తుంటాయి. నిరాశతో భయపడి కూలబడిపోకూడదు. పునర్నిర్మాణానికి పూనుకోవాలి. పరస్పరానురాగం, కరుణ, కనికరం, విశ్వాసం, మంచి, మన్నన ఇవే ప్రేమ లక్షణాలు. ప్రేమ వున్నప్పుడు దోషాలు, లోపాలు కనిపించవు. మంచే కనిపిస్తుంది. అందుకే మనసారా ప్రేమించడం నేర్చుకోండి. మానసికమైన, శారీరకమైన సౌందర్యాభివృద్ధికి దీన్ని మించిన సులభ సాధనం మరొకటి లేదు.

-జి.ఎస్.

నా గుండె ఒక్క క్షణం ల య తప్పింది.

అప్రయత్నంగా నా చేతిల ని ఫొటో(గ్రాఫ్‌కేసి ఆమెకేసి మార్చి మార్చి చూశాను.

సందేహం లేదు. స్వప్న ఆ లాంటి ఉద్వేగంతో నా పెదవులు రెండూ తడబడుతూ కలుసుకోబోయాం. 'స్వప్నా' అన్న పిలుపును ఉచ్ఛరించడానికి.

కానీ ఆమె నాకా అవకాశ ఇవ్వలేదు.

అదురుతున్న నా పెదవు తన పెదవులతో నొక్కి పట్టి.. నన్ను.. అక్ష రాలా నన్ను గాఢంగా కౌగిలి చుకుంది.

ఆమె శరీరంలోంచి వస్తున్న ఉడుకులాం పరిమళాలు నేరుగా నా గుండెను చుట్టుముట్టేశాయి ంతగా కొత్తగా మత్తుగా... ఇంతకుముందు నేనెప్పుడూ అనుభవించని స్త్రీ స్పర్శ నన్ను వివశుణ్ని చేసింది.

''కాస్త లేటైంది డార్లింగ్. సారీ''

ఆమె నన్ను బెడ్ మీదకు మృదువుగా నెట్టి నా గుండెల మీద తలపెట్టుకుంది.

ఆమె శిరోజాలు అలల్లా చెరి.. నన్ను పూర్తిగా కప్పేశాయి.

అప్పుడు కలిగింది నాలో చలనం.

అసలు.. అసలేం జరుగుతోందిక్కడ?

ఒక్క ఉదుటున ఆమెను పక్కకు నెట్టి లేచి నిల్చు న్నాను. ఆమె అలాగే బెడ్ మీ పడుకుండిపోయి నాకేసి భృకుటి ముడిచి చూసింది.

అంతలోనే చిలిపిగా నవ్వేంది. ''మరీ మొర టుగా ప్రవర్తించానా? ఆడవా ్ళ యాక్టివ్ పార్ట్ తీసుకోవడం మీకిష్టమని.. నన్నిలా ..అప్రోచ్ అవమనీ.. రాజా చెప్పాడే!''

ఇక ఆగలేకపోయాను. ఆమెకేసి అసహ్యంగా చూస్తూ అడిగాను. ''రాజెవడు?''

ఆమె కాస్త బెదిరింది. నా గొంతులోని కరుకుదనానికి బెడ్ మీంచి లేస్తూ అంది. ''రాజంటే.. నాకు మీ ఈ రాత్రికి కాంట్రాక్ట్ కుదిర్చిన బ్రోకర్..''

''నోర్ముయ్..'' మండిపడ్డాను మంటలా. ''అలాంటి వాళ్లెవరూ నాకు తెలియదు. ముందు నువ్వెవరో చెప్పు. ఇలా ముక్కూ ముఖం తెలీని మగాడి మీద వచ్చి పడ్డానికి సిగ్గులేదూ?''

ఆమె నన్ను నఖశిఖ పర్యంతం ఓసారి పరిశీలనగా చూసింది. చూశాక అంది ''రాంగ్ నంబర్''

''అవును.. యు ఆర్ రాంగ్ నంబర్. నేనూహించుకున్న అమ్మాయికీ నీకూ హిమాలయానికీ.. గడ్డిపోచకూ వున్నంత తేడా వుంది.''

అప్పుడు నవ్విందామె.. ప ్కుమని.. ఆమెలో ఇందాకటి బెదురుపోయింది. నా వైపు చూసి కొంటెగా కన్నుగీటింది. మెల్లగా నడిచి వచ్చి.. నా భుజాల్ని మృదువుగా స్పృశించింది.

ఆ క్షణంలో నాకేమైందో తెలీదు. ఈడ్చి ఆమె చెంప మీద కొట్టాను. ఆ చెంపనలాగే పట్టుకుని నిరుత్తరురాలై నిలబడిపోయిందామె.

చాలాసేపటి తరువాత.. గొంతు పెగల్చుకుని అన్నాను.

''ఐయామ్ సారీ స్వప్నా''

స్థాణువులా వున్న ఆమెలో చలనం వచ్చింది. ''నేను.. నేను.. నా అసలు పేరు మీకెలా తెలుసు?''

★★★

''నిన్నెంతో వున్నతంగా వూహించుకుంటున్న నీ తల్లిదండ్రుల్ని మోసం చేస్తున్నందుకు నీకు బాధగా లేదూ?''

మంచం అంచుల మీద కూర్చుని కాలి బొటన వేలితో నేల మీద రాస్తూ స్వప్న ఆ ప్రశ్నకు తలెత్తి చూసింది.

''మోసం చేస్తున్నానా? తిండికీ బట్టకూ లోటు లేకుండా డబ్బు పంపిస్తున్నాగా?''

''ఇక్కడ నువ్వేదో ఉద్యోగం వెలగబెడుతున్నావని అనుకుంటోంది పిచ్చి తల్లి.''

''ఉద్యోగం దొరకలేదు. అందుకే బిజినెస్ చేస్తున్నా. సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్ అన్నమాట.''

అదురుతున్న నా పెదవుల్ని తన పెదవులతో నొక్కి పట్టి.. నన్ను.. గాఢంగా కౌగిలించుకుంది. ఆమె శరీరంలోంచి వస్తున్న ఉడుకులాం పరిమళాలు నేరుగా నా గుండెను చుట్టుముట్టేశాయి వింతగా కొత్తగా మత్తుగా... ఇంతకుముందు నేనెప్పుడూ అనుభవించని స్త్రీ స్పర్శ నన్ను వివశుణ్ని చేసింది.

ఎంత సిగ్గులేని తనం!

సీతాకోక చిలుక వేషంలో వున్న గొంగళి పురుగు.

''బిజినెస్ చేస్తున్నారా? ఈ బిజినెస్‌లో మీరేం అమ్ముకుంటున్నారో మీకు తెలుసా?''

''చీకటి మనుషులకు వెన్నెల అమ్ముతున్నాను.''

నేనామెకేసి అభావంగా చూశాను.

ఆమె నన్ను చూసి నవ్వి మళ్లీ అంది. ''బాధల్లో వున్న మనుషులకు ఆనందాన్ని అమ్ముతున్నాను.''

''..........''

''దుఃఖంలో ఉన్న వాళ్లకు సుఖాన్ని అమ్ముతున్నాను..''

''..........''

''మనసులేని వాళ్లకు శరీరాన్ని అమ్ముతున్నాను.''


''..........''

''దట్సాల్. నా బిజినెస్ బ్రహ్మాండంగా సాగుతోంది. నేను తినటమే కాకుండా, నన్ను నమ్ముకున్న వాళ్లకు ఇంత తిండిపెట్టగలుగుతున్నాను. పక్షవాతంతో, శారీరకంగా చచ్చిపోయిన మా నాన్నను మానసికంగా బ్రతికిస్తున్నాను. సంసార భారంతో నడుం వంగిపోయిన మా అమ్మకు వూత కర్రనవుతున్నాను. నా చిన్నారి చెల్లెళ్ల కళ్లలోని కలలు కన్నీళ్లుగా జారిపోకుండా నా చేతుల్ని అడ్డు పెడుతున్నాను. అభం శుభం తెలియని నా తమ్ముడి అరికాళ్లు కందిపోకుండా.. వాడు నడిచే దారిలో చేమంతులు పరుస్తున్నాను. చెప్పండి.. నేను చేస్తున్నది తప్పా?''

తడిసిన మంకెనల్లా వున్న ఆమె కళ్లలోకి చూసి గాఢంగా నిట్టూర్చాను.

''త్యాగం అనుకోమంటారా?''

''వద్దు బాధ్యత అనుకోండి.''




''ఈ బాధ్యత నిర్వహణలో మీరేం కోల్పోతున్నారో మీకు తెలుసా స్వప్నా?''

''జీవితాన్ని కోల్పోతున్నాను.'' పేలవమైన చిరునవ్వు ఆమె ముఖమంతా పరుచుకుంది. ''కానీ.. నాకు నా జీవితం కన్నా నావారి జీవితాలు ముఖ్యం. వాళ్లేడుస్తుంటే నేను సంతోషంగా వుండటం అనేది నా దృష్టిలో నరకం. నేనేడ్చినా.. వాళ్లు సంతోషంగా వుంటే.. నాకది స్వర్గతుల్యం. ఆ బాధలోని ఆనందం చెబితే అర్థం కాదు. అనుభవిస్తేనే తెలుస్తుంది.''

నేనేదో అనబోతుండగా కా ంగ్ బెల్ మోగింది. ఆమె లేవబోయింది. నేను వారించి..తలుపు కొద్దిగా రిచి చూశాను.

సన్నగా బక్కపలచగా వున్న వ్యక్తి ''సారీ..సర్..నా పేరు రాజు..ఈ గదిలో..''

అతను అడుగుతుండగానే.. స్వప్న నన్ను నెట్టుకుని బయటికి తొంగి చూసింది.

ఆమెను చూడగానే అతని ముఖం ఒక్కక్షణం వెలిగి అంతలోనే చిరాగ్గా మారింది.

''ఏంటిది? రూమ్ నెంబర్ క్స్‌టీ అని చెబితే సిక్స్‌టీన్‌లో దూరిపోయావ్. అవతల ఆ మనిషి రంకె స్తున్నాడు.''

నాకు వినబడకూడదని కా లు ఆమెతో గుసగుసగా అన్నాడు. నాకు వినపడనే వినపడింది.

వాడి షర్ట్ కాలర్ పడిసి పట్టు కుని చెప్పాను. ''ప్రొప్రయిట ర్‌కి ఫోన్ చేస్తాను. హోటల్లో ఇలాంటివి జరుగుతున్నాయని. టేక్ కేర్''

ఆ రాజు అనేవాడు నా చేతి పక్కకు తోసి వంకరగా నవ్వాడు. ''ప్రొప్రయిటర్‌గారి బంధువే ఈ రాత్రి దీన్ని బుక్ చేసుకుంది.''

నేను అవాక్కయి చూస్తున్నా

ఆమె నా దగ్గరగా వచ్చింది. 'నేనిలా అని..మా వాళ్లకు చెప్పొద్దు''

చేతిని ముందుకు చాపింది. ప్రయత్నంగా ఆమె చేతిలో చెయ్యి వేశాను.

రాజు తొందర చేశాడు.

ఆమె నాకేసి వెనుదిరిగి చూ స్తూ..చూస్తూ..రాజుతోపాటు మూడో అంతస్థులోని అరవయ్యో నంబ సూట్ వైపు వెళ్లిపోయింది.

★★★

''మొత్తం వెన్నెల్నీ అమ్మేసుకు న్నాను. చిన్న వెలుతురు జీ ను కూడా మిగుల్చుకోలేదు. నా చుట్టూ ఒ ్టి చీకటే'' హాస్పిటల్ బెడ్ మీదున్న స్వప్నని యాక్సిడెంటల్‌గా పదేళ్ల తర్వా కలిశాను.

నేను మొదటిసారి ఆమెను లిసి ఇంటికొచ్చాక ఆ రహస్యాన్ని నాలో దాచుకోడానికి శతవిధాలా ప్రయత్నించాను. చివరకు అమ్మకు కూడా చెప్పలేదు స్వప్న జీవితం ఇదీ అని.

పార్వతమ్మగారు...కూతుర్ని గర్వంగా తలచుకుని ఆనందభాష్పాలు రాలుస్తున్నప్పుడు మాత్రం..నా దుకో చిరాగ్గా..అనీజీగా అన్పించేది.

నన్ను ఆ బాధ నుంచి విము క్తిని చెయ్యడానికా అన్నట్టు వాళ్లెందుకో..ఆ సంవత్సరమే ఇల్లు ఖాళీ చేసి వెళ్లి పోయారు.

ఆ తరువాత..నాకప్పుడప్పు డూ స్వప్న గుర్తుకొస్తుండేది.

ఎందుకో ఆమె గుర్తుకొచ్చిన ప్పుడల్లా ఊపిరాడనట్టుగా ఉండేది. అప్పటికప్పుడు వెళ్లి ఆమెను కలవాలని పించేది. పార్వతమ్మగారిచ్చిన ఫొటోగ్రాఫ్‌ని నాతోనే వుంచేసుకున్నాను. కనీ ం.. రోజుకోసారన్నా..దాన్ని చూడందే నిద్ర పట్టేది కాదు. ఒక చెడిపోయిన ఆ డదాని పట్ల నేనెందుకిలా స్పందిస్తున్నా నాకే అర్థం కాని ఒక అయోమయావ స్థలో చాలా రోజులు కొట్టుమిట్టాడా

కానీ- కాలం గడిచేకొద్దీ నా నసులో స్వప్న మసకేసిపోయింది. ఆమె ఫొటోగ్రాఫ్ కూడా ఎక్కడో పా రేసుకున్నాను.

చివరికి ఇప్పుడు...ఇక్కడ అనుకోకుండా కలిశాను ఆమెను.

''పెళ్లయిందా?'' అడిగింద మె.

''అయింది'' చెప్పాను.




''ఏమిటంత నీరసంగా వున్నావ్? గయ్యాళి పెళ్లామా?'' నవ్వింది.

నేను నవ్వలేదు. ''పెళ్లయిన ఆర్నెళ్లకు కూతురు పుట్టింది నాకు. కానీ..కాన్పులో నా భార్య పోయింది. ఇప్పుడు పాపకు నాలుగోఏడు.''

''ఐయామ్ సారీ'' నొచ్చుకుంది.

''మిమ్మల్ని మీ వాళ్లెవరూ అటెండ్ కావడం లేదా?''

ఆ హాస్పిటల్ రూమ్‌లో ఎవరూ లేకపోవడం గమనించి అడిగాను.

''మా వాళ్లా?'' శుష్కించిపోయిన ఆమె చెక్కిళ్ళ మీదుగా కన్నీళ్లు జారాయి.

నేను ఆందోళనగా చూశాను.

''ప్రస్తుతం నాకెవరూ లేరు''

''అదేంటి మీ చెల్లెళ్లూ..తమ్ముడూ..''

''ఎవరి జీవితాలు వాళ్లవి''

''మీ జీవితాన్ని పణంగా పెట్టి వాళ్లకా జీవితాలనిచ్చింది మీరు..'' ఆవేశంగా అన్నాను.

''అందుకే..ఈ జీవితాన్ని కోల్పోయిన మనిషిని అక్కగా చెప్పుకోవడం వాళ్లకు నామోషీ''

''స్వప్నా!'' నా కళ్లలో నీళ్లు తిరిగాయి.

''చెప్పాగా..వెన్నెల నిండుకున్న ఆకాశాన్ని నేను. నాకేసి ఎవరూ చూడరు..''

నేను లేచి బయటకు వచ్చేశాను. ఆ పక్కరూమ్‌లోనే నా కూతుర్ని అడ్మిట్ చేశాను. అది టైఫాయిడ్‌తో బాధపడుతోంది.

ఓ బత్తాయిని రెండుగా కోసి..గాజుగ్లాసులోకి రసం పిండాను.

తొక్కల్ని మూలనున్న డస్ట్‌బిన్‌లోకి విసురుతూ ఆకాశంకేసి చూశాను.

ఆకాశం నిండా వెన్నెలే..పుచ్చపువ్వులా కాస్తోంది. పిండారబోసినట్టు తెల్లగా మెరుస్తోంది. మల్లెమొగ్గల్ని తెంపిపోస్తున్నట్టుగా మత్తుగా రాలుతోంది.

పాపకు పళ్లరసం పట్టించి పడుకోబెట్టి పక్క గదిలోకి వెళ్లాను.

కళ్లు మూసుకుని పడుకుని వుంది స్వప్న. నేను వచ్చిన అలికిడికి మెల్లగా కళ్లు విప్పింది.

''స్వప్నా''

ఏమిటన్నట్టు చూసింది.

''మీ చుట్టూ ఒట్టి చీకటే అన్నారు. చూడండి. ఎంత వెన్నెల పరుచుకుని వుందో!''

కిటికీలోంచి ఆమె ఆకాశాన్ని చూసి నా వైపు తిరిగి నవ్వింది.

''చూడండి..మీ నవ్వులో..కళ్లలో..వెన్నెల తళుక్కుమంటోంది. ప్లీజ్..నాక్కాస్త వెన్నెల అమ్మరూ?''

ఆమె భృకుటి ముడిపడింది.

నేను హఠాత్తుగా ఆమె ముఖాన్ని నా చేతుల్లోకి తీసుకున్నాను.

నాలో అజ్ఞాతమైన ఎప్పటి ప్రేమో..ఇప్పుడు పొంగి పొర్లిపోతోంది.

''నిజం స్వప్నా..ఎంత అమ్మినా తరిగేది కాదు వెన్నెల. అందుకే..అది నాక్కావాలి..బదులుగా నువ్వు కోల్పోయిన జీవితాన్ని నేన్నిస్తాను.''

స్వప్న కళ్లలోంచి పొంగిన కన్నీళ్ల మీద కిటికీలోంచి లోపలికి ప్రసరిస్తున్న ఓ వెన్నెల కిరణం పడి ధగ ధగలాడింది.

★